# అద్దాల గోడలు

శ్రీ ఆర్. యమ్. చిదంబరం

ఆకాశంలో ఎర్రదనం నశించింది. అందర్నీ చీకటి కబళిస్తోంది. నక్షత్రాలు మెల్లగా చీకటిని చీల్చుకొని తొంగి చూస్తున్నాయి. వాకిళ్ళలో ఇసుకలో ఆడుకుంటున్న చిన్న పిల్లలంతా చీకటిని చూసి భయపడి ఇళ్ళకు వెళ్ళిపోతున్నారు. రేడియోలో వార్తలు వినటానికి నెరిసిన తలలు బాగా వస్తున్నాయి.

ఎంత సేపట్నుంచో ఆలోచనల్లో మునిగిన రమణమూర్తికి చెయ్యి భుజం మీద పడేసరికి ఉలిక్కిపడ్డాడు. చుట్టూ ఎందరో మూర్ఖుని గట్టిగా మాట్లాడుకుంటున్నారు. అందరినీ వికారంగా చూశాడు తను. ఎందుకో తన కంపరం. దూరంగా ఉండాలనిపిస్తోంది. మానవుల్ని, మానవులు ఎందుకు కల్పించుకోవాలి?... జీవితం బుడగలాంటిది కాదంటాడు తను. తను ప్రదంలో తుఫాను రేగుతోంది. పైన కారు మబ్బులు నవ్వుతున్నాయి. పడవ చుట్టూ చీకటి కమ్ముకుంటోంది. ఆ నావలో నావికుని గా తన్ను తానెందుకు చిత్రించుకొని బాధపడాలి? అందని తీరం లేదు గమ్యస్థానం కాదుగా!...

పుష్పించిన దీపాలెన్నో సముద్రపు అడుగున వుండిపోతాయి. వాటి సంగాలు, సువాసనలు పైకి రాలేకపోతాయి. ఐన బతుకూ అంతేనా? 'చుట్టూ వున్న ప్రకృతిని చూసి పులకరించి పారవశ్యం పొందలేవూ?' అంటాడు వర్డ్స్‌వర్తు. 'నేను ముళ్ళ మీద పడుతున్నా' అని షెల్లీ విలపిస్తాడు.

[illegible] వెర్రిగా నవ్వుకున్నాడు.

ఏదో ఒక సమస్య గోడలా ఎదురౌతోంది. సరికొత్త కాంతిపుంతలు గాఢాలను చీల్చి తన వాళ్ళిని నిల్చి చెండాడి - వాటిలో ఏముందో చూడాలనిపిస్తుంది. గుప్పిటి తెరిస్తే ఏముంది? మూసి వుంచితే అందరూ బెల్లంముక్కలా చీమలా మూగుతారు.


ఇంతలో యిదంతా అత్తయ్య గురించి వస్తోంది. దాన్ని చూసి అప్పుడే జ్ఞాపకాలోకి వచ్చింది. అది ఎలాగుంటుందో కూడా సరిగ్గా తెలియదు. సన్నగా—ఎన్నగా—చింపిరిజుట్టుతో. అక్కసూ—పాపం!... దాని జీవితం గాంభీర్యం. మాధుర్య రహితం. అశోభితం. దాని గాథను గుండా దాని మనసే వుంటుంది. ఇప్పుడు కనుల ఎలా వుంటుందో!...

అత్తయ్యను చూడొద్దని—అది తన స్వంత బావకి తీరని ద్రోహం చేసిందని, దాని మొహం చూస్తే కాశీకి పోయినా పోదని. ఇంకా ఏవేవో ఉపమానాలు కూడా జోడించాడు. నిజానికి ఈ మాట అనడానికి ఎంత కష్టం వుండి వుంటుందో!... అత్తయ్యను ఒక భయంకర రాక్షసిలా—దుస్వప్నంలా వర్ణించాడు. కాని తన అభిప్రాయం క్రమంగా అమాంతంలో వుంది.

అత్తయ్య చాలా మంచిదని, నాన్న బాధలు పడలేక ఆమె వెళ్ళిపోయిందని అమ్మ చాలా సార్లు అంది. ఇంట్లో అంత గొడవ జరిగినా తను వసుపురం కాని? విజయవాడ వెళ్తున్నానని నాన్న కోటి సలహాలు చెప్పి పెట్టాడు. అందులో బరువుగా వున్నది.... 'అత్తయ్యను మాత్రం చూడ్డానికి వెళ్ళొద్దు' కనక.... అది నాకు ద్రోహం చేయటం లాంటిది? గ్రామఫోను రికార్డులా పాడాడు.

ఇక్కడకు తను వచ్చి వారం రోజులైంది. కాలేజీలో అందరూ ఉత్సాహంగా వున్నారు. హిమాలయాన్నధిరోహించిన వాళ్ళలా అలల మీద తేలుతున్నారు. తను మౌనంగా—దూరంగా—థామస్ హార్డీలా వుంటాడు. ఎవరూ తన్ను పలకరించరు. తన సిద్ధాంతాలు, ఫిలాసఫీ ఎవరికీ చెప్పడు. ఆకాశంలో మూలగా వున్న మేఘంలా తను ఒంటరిగా వుంటాడు. తన కుటుంబ పరిస్థితులు అంతరాంతరాల్లో జరుగుతున్న మథనం ఇతరులకెలా అర్థమవుతుంది? వార్తలైపోయి నట్టున్నాయి. పొద్దు క్రమంగా పల్చబడుతోంది. అందరూ— ఆడామగా నవ్వుకుంటూ వెళ్ళిపోయారు.

అత్తయ్య ఎక్కడ వుంటున్నది మాత్రం తెలుసు. ఆమెను తప్పకుండా కలుసుకోవాలని

చర్మ బాధలన్నిటికి
సైబాల్


చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసే, విషక్రిమి నాశనియై త్వరితంగా మెరుగుపరచటంలో "సైబాల్" ప్రసిద్ధి కెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబీస్, మొటిమలు, తామర, కాళ్ళపగుళ్ళు, వ్రణములు మొదలైన వాటిని కుదర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు
ప్రసిద్ధి చెందినది:
రమణీస్ బేబి గ్రైప్




తయారీదార్లు:
ది సౌత్ ఇండియన్
మాన్యుఫాక్చరింగ్ కో., మధుర.

డిస్ట్రిబ్యూటర్సు:
సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికింద్రాబాద్,
బరంపురం (గంజాం), బొంబాయి.



పద్మ రేడియో ట్యూన్ చేస్తోంది

అమ్మ చెప్పింది. "దానికి మనం చాలా అన్యాయం చేశా మంది. కాని వివరాలు చెప్పకుండా కలత పెట్టింది. ఎందుకో! పొగ్గూ చుట్టూ పుస్తకాలు పేర్చుకొని అసలు రంగును తెగలు దింపుకుని కొందరు తిరుగుతున్నారు. ఈ వ్యాపారం మానేసరికి అతని కసహ్యం కలిగింది. అక్కడ వుండటానికి మనస్కరించక పెన్నుదిగా నడుస్తున్నాడు.

"ఏరోయ్!...ఇక్కడ తిరుగుతున్నా వేమిట్రా? షూటింగ్ గ్రేటెస్ట్ ఎమ్ జి. ఎమ్ ఫిలిం పోదాం పద రా" అన్నాడు వో మిత్రుడు నవ్వుతూ.

"అయామ్ సారీ! నేను రానురా" అని సాగిపోయాడు తనిక్కడ నిలబడితే అందరికీ అనుమానమే. కేట్సు సంవత్సరానికి నాలుగు కాలాలున్నట్టు మానవునికీ నాలుగు కాలా లున్నాయన్నాడు. కాని తనకు అతను చెప్పిన చివరి కాలమే కనిపిస్తోంది.

లాడ్జికి వెళ్ళేసరికి ఏడున్నరైంది. తలుపు లన్నీ తాళాలు బిగించుకున్నాయి. అందరూ మెస్సుకు పోయారు గామాలు! తనకోసం మెవరూ ఆగరు. ఆ రాత్రంతా నిద్ర లేకుండా ఆలోచనల్లో గడిచిపోయింది. రూంమేటు పడుకోకుండానే ఎలిజబెత్ టేలర్ సౌందర్యం గురించి-అలాన్ జోన్స్ సంగీతం గురించి— పెర్సనాలిటీ గురించి చెబుతూనే వున్నాడు. తను వింటున్నాడు. (పొద్దున్న లేచేసరికి కళ్ళు గాఢంగా మండిపోతున్నాయ్.)

తను రాత్రంతా ఆలోచించుకుని చేసుకున్న నిర్ణయం తల్చుకునేసరికి గుండె ఝల్లుమంది. మొట్టమొదటిగా వుద్యోగంలో ప్రవేశించిన వాడి గుండెలా కొట్టుకుంది. ఆనాళ్ళే అత్తయ్యను కలుసుకుని— ఆ మీదట—నాన్నగారు ముద్దు పెట్టుకొని ఆ గాధా లెంపకు కలిగ రోజూ కనుక్కోవాలి. ఆ నిర్ణయం తలిస్తే నాన్న ఏమంటాడు? 'నా కొంప ముంచావు' అంటాడేమో!

కాలకృత్యాలు తీర్చుకుని బయలుదేరేసరికి ఎదురింటి ప్లీడరుగారి గడియారం సరిగ్గా ఏడు కొట్టింది.

"ఏరోయ్ రవణా!...ఓ మాటిలారా!" అన్నారు ఎదురింటి ప్లీడరుగారు రామభాగం. రవణ జంకుతూ ఆశ్చర్యపోతూ వెళ్ళాడు. తనెప్పుడూ నలుగురి మధ్య మసలేవు. తన పూహల్లో, మణిమయాలంకార సౌధ ప్రసరిత కాంతి పుంజాల్లో మునిగేవాడు. లోకపు చీకట్లు—మన శాస్త్రాలు తనకు తెలియవు.

"ఏమండీ!" అన్నాడు లోపలికి వస్తూ.

"ఇలా కూర్చోవోయ్!" అన్నా యన నవ్వుతూ. రవణ ఆయన కెదురుగా కూర్చున్నాడు.

"నిన్ను చిదర కెప్పుడైనా చూశావా?"


**BOOKS FOR YOUR HOME**

*Everyday Gardening in India,* by E. Grindal. Rs. 4-14.

*Ju-Jutsu Self Taught.* Pictorial Course of Scientific Attack and Self-Defence, by H. Klinger-Klingerstorff. With 500 Illustrations. Rs. 3.

*Law for the Layman,* by R. Soonavala. Civil Judge. Rs. 5-14.

*Hindustani Without a Master* (in Roman Characters), by Munshi S. B. Syed. Rs. 2-8.

*Correct Everyday English* (How to Avoid Grammatical Errors), by Prof. P. L. Stephen Rs. 2-14.

*Undiscovered Country,* a book of Sublime Quotations for Daily Meditation. Rs. 5.

*Five Minute Biographies,* by Dale Carnegie, Re. 1-14.

**TARAPOREVALA'S**

*"Treasure House of Books,"*

210, HORNBY RD., BOMBAY-1.

వున్నాడని. నిన్ను చిన్నప్పుడు చూసిన జ్ఞాపకం.''

''వస్తానండి''

రమణ ముఖంలో చిరాకును గుర్తించిన రామనాథం గారు పద్మవంక చూసి నవ్వేశారు. నమస్కరించి వచ్చేశాడు.

ఈ స్నేహము చిన్న పిల్లతనం—అయినా, తండ్రికి స్నేహం వుండటం — ఆశ్చర్యంగా వుంది. సంతోషానికి రెక్కలు వచ్చి హృదయం లోంచి ఎగిరిపోయినట్లుంది. గబగబా నడుస్తున్నాడు. ఆ తీయ్యతో ఎలా మాట్లాడాలో అతనికి తోచడం లేదు. ఆ ఇల్లు వచ్చేసింది.

''రమణమ్మ గారిల్లెక్కడండి'' అన్నాడు.

''ఏ రమణమ్మ గారు....?''

రమణ తల వంచుకుని నిల్చిన....ఆ వ్యక్తి గుర్తుపట్టి చూశాడు. ఆమె వ్యక్తి చెప్పటానికి—ఆమె ఎలా వుంటుందో వర్ణించటానికి మనస్కరించ లేదు.

రమణ మొహమాటంగా అక్కడే నుంచొని చెవులదగ్గర కొట్టుకుంది. ఆ మనిషి మ్మనా రమణమ్మ ?....ఆ తీయ్య ! ఎలా మాట్లాడాలి ?....ఏమనాలి ?

''రమణమ్మ గారూ !'' అన్నాడు.

''ఎవరూ ?....నాకోసమేనా ?....ఇలా రండి'' అని దారి చూపింది. అరుగుమీద నిలబడ్డ అమ్మాయి ఘటుక్కున లోపల కెళ్ళిపోయింది. అదే నా కమల !....ముఖంలో కళ లేదు. చిన్న జడ వేసుకుంది. యవ్వనం దాగి వుండలేక పోతోంది....అలాగే ఆమె అందం మీద కొంచెం అతని దృష్టి నిలిచింది. నవ్వుల్లోనూ–చూపులతోనూ అతని జీవితం వెలుగుగా వుండని-నిండు కాంతి కావాలని శ్రీనివాస్ ఎంత బాధతో అన్నాడో ! ఎలా మాట్లాడాలి ఇప్పుడు ?

''ఎవరు నాయనా నువ్వు ?....''


''మాది నేను జ్ఞాపకమున్నానండి ?''

''ఎవరో ఎరుగున్న వాడిలాగున్నావు....'' రమణమ్మ రెండు నిమిషాలు తేరిపార చూసింది.

''అ....రమణా ?....నువ్వా ?.... అవునా ?'' అంది. రమణ తలవంచుకుని ''ఊ'' అన్నాడు. గాజుల గలగలలు విని పైకి చూసేసరికి కమల కిటికీలోంచి తన్ను చూస్తోందని తెలిసింది.

''ఇన్నాళ్ళకు జ్ఞాపకం కొచ్చామా ?.... మీ నాన్న నువ్వు నన్ను చూడటానికి వస్తావని తెలిస్తే ఏమనుకుంటాడో !'' ఆమె కళ్ళు తుడుచుకుంది. కమల గుమ్మానికి దగ్గరగా నిలబడింది.

''ఆ....ఎలా తెలుస్తుంది ? అయినా కలిసినా నాకు ధైర్యమేదీ ? చిన్నతనంగా



# మింటికి కాపు

రచన:
శ్రీ అనంతరెడ్డి

అని కోర్టులో సాక్ష్యం ప్రశ్నించిన కీర్తిలో అడిగారు.

''లేదండి'' అన్నాడు తెల్లబోతూ.

''అవును....అప్పుడు చిన్నతనం. జ్ఞాపకం వుండే వయసు కాదులే. నేనే చెప్తా— నేనూ మీ నాన్నా మంచి స్నేహితులం—చిన్నప్పటినుంచే!'' ఆయన ముఖంలో కళలు సంధ్యాకాశంలో రంగుల్లా మారిపోతున్నాయి.

''మా నాన్న గారు మీ గురించి ఎప్పుడూ చెప్పలేదండి...''

''చెప్పి వుండడులే'' అంటున్నాడు.

''పద్మా ! ఇద్దరికీ కాఫీ తీసుకురా.''

''అల్లే !...''

''అల్లా మొహమాటపడతా వేమిటి ?.... ఆడదానిలాగ. నువ్వెంత ఎదిగావు.'' రెండు కప్పుల కాఫీ హాజరైంది—పద్మ తల వంచుకు లేకుండా ఎదురుగా కూర్చొని కొకెటో యాక్ట్ చేస్తోంది. తనూ మౌనం నిగ్రహంతో తలవంచుకుని కాఫీ తాగుతున్నాడు. 20వ శతాబ్దంలో ఎందుకింత సిగ్గు ? చాలామంది కాలేజీ అమ్మాయిలతో మాట్లాడటమే వ్యర్థమను కుంటారు.

''మీ రిద్దరూ క్లాసు మేట్సు కదూ ?'' అన్నాడాయన. పద్మ ఘటుక్కున అవునంది.

''అసలు మా అమ్మాయే చెప్పింది. పలానా ను బ్బారావుగా రబ్బాయి మా క్లాసులో

బాధ పెట్టి ఇంట్లోంచి తరిమేసిన తండ్రిమీంద నాకేం భయమేమిటి? ఇన్నాళ్లూ ధైర్యంలేక రాలేకపోయాను. అదీ కాక అమ్మా మొన్న నే అన్నీ చెప్పి నిన్ను తిప్పుకుంటా చూడమంది.... నువ్వు మా కుటుంబానికి చేసిన సాయానికి నిన్నిలా గౌరవిస్తున్నాం....చేతకాని తనం" రవణ ఆగిపోయాడు. అతను చెప్పాలనుకున్న దంతే అది చెప్పేశాడు.

రవణమ్మ నవ్వింది. అందర్నీ క్షమిస్తున్నట్టు నవ్వింది.

"అమ్మాయ్!....చూడు మన రవణ వచ్చాడు....పాలున్నాయా? కాఫీ చెయ్యి" అక్కడే దన్నమాట నాలుక చివరిదాకా వచ్చి ఆగిపోయింది. 'వున్నాయ్' అంటూ కమల లోపల కెళ్ళింది.

రవణ ఇంటి కప్పు కేసి చూశాడు. సూర్య చంద్రాదుల నిత్యదర్శనం సత్యం—గోడలన్నీ సున్నగోడలు—అయినా అత్తయ్య ఎంతో కళ్ళగా, బూజైనా పట్టకుండా వుంచింది. ముగ్గులు కిల కిల నవ్వాయి. ఇంటి కప్పు పెద్దగాలి వేస్తే ఎగిరిపోతుంది.

"అమ్మా—నాన్నా—అంతా బాగున్నారా? నువ్వేం చదువుతున్నావు? ఈ వూరు వచ్చావు కాబట్టి కాలేజీ చదువుకోసం వచ్చావను కుంటాను. ఇల్లూ వాకిలీ వుంచాడా? అమ్మే కాదా?" అత్తయ్య మాటల్లో వింతధోరణి పలుకుతోంది.

"ఇంటర్ చదవటానికి వచ్చాను. అసలు కిందటేడాదే రావలసింది—కాని టైఫాయిడ్ రావటంవలన కిందటేడాది పరీక్షకు వెళ్ళలేక పోయా. అంచేత స్కూలు ఫైనలు ఓ ఏడాది పోయింది."

"అలాగా!....అందుకే ముఖం మారి పోయింది. ఏదో అభిమానం ముందికనుకి మాటాని కొచ్చావు."

అది సరేకాని ఇల్లూ వాకిలీ అమ్మతా దన్న సందేహం నీ కెందుకొచ్చింది?"

"అంటే అమ్మ నీకంతా చెప్పలేదన్నమాట. అయినా పాతికథలన్నీ తవ్వి నిన్నెందుకు బాధ పెట్టటం?"

కమల కాఫీ తీసుకొచ్చింది.

"నీ కూతురు నాతో మాట్లాడదేమిటి?" అన్నాడు ఛలోక్తిగా.

"ఎందుకు మాట్లాడదు? నువ్వు నామీద అనుకోకుండా ఈ తాటాకింట్లోకి వస్తుంటే తిప్పుకుండా మాట్లాడుతా."

కమల సమాధానం విన్న రవణ ఆశ్చర్యంలో దాక్కుండిపోయాడు. ఆమె ముఖం కేసి చూశాడు. నవ్వుతూనే వుంది, కంఠంలో కనీ—ముఖ కవళికల్లో కాని ఎలాంటి




పంటకాపు

చిత్రం:
శ్రీ ఆర్. వెంకటరావు

ఎత్తిపొడుపూ లేదు. కాఫీ తాగుతూంటే రవణ కెందుకో తెగని ఆనందం జనించింది.

"సరే కాని అత్తయ్యా!....నిన్నొకటడుగు తాను. ఏమానకోదు నువ్వీలా రావటానికి కారణం ఎంతడిగినా చెప్పదు అమ్మ."

"అదంతా మర్చిపో బాబూ!....మళ్ళీ మేం జ్ఞాపకం చేసుకోవటం. అగ్నే చాలు. నీవు పెద్దైతే అప్పుడే తప్పక వస్తాడు."

"సరేలే!....నువ్వు చెప్పకపోతే నాకు తెలియదా ఏమిటి? కమల నడిగి తెల్సుకుంటాను"

కమల నవ్వింది....

"మరి నే వెడుతున్నా నమ్మాయ్! జాగ్రత్త—వస్తాను బాబూ! అంతా నీకు తెలుసు గా—" రవణమ్మ నెమ్మదిగా వివరి తోంది. రవణ తన కాలేజీ కాలేజీ వుందన్న

# ఉగాది పాట

పాడవే కోకిలా పండుగ పాట
వాడ వాడ ఉగాది పండుగ పూట.
పాపికొండల నీడ పరుగెత్తు గోదారి
పాడుతుందీ పాట ప్రవహించు నీట!
కనకదుర్గాలయపు ఘంటా సహస్రాల
ఘణ ఘణాల కృష్ణమ్మ గళము కలిపిన పాట!
రంగనాథుని దయారాగ మొక వెల్లువై
పొంగులెత్తిన పెన్న సంగీత మీ పాట!
తుంగభద్రా హంద్రి చెగలించిన పాట
దోగాడు పసిపాప రాగ మీ పాట!
స్వర్ణముఖీ తట సస్యశ్యామల సీమ
సౌందర్య దృశ్య ప్రశాంతి కిన్నెర మీటు!
చెఱకుముక్కలు వేపచిగురు మామిడిపిందె
చింతపచ్చళ్ళు చిరుచేదు లూరెడు ఊట!
పాడవే కోకిలా పాడవే నా పాట
వాడ వాడల కెల్ల వచ్చె ఈ పూట!

సభా.

సంగతి కూడా మర్చిపోయి కమలతో మాట్లాడేవాడు. తండ్రికీ—అత్తయ్యకూ విరోధం రావటానికి కారణం కమల సూచనగా చెప్పింది.

అత్తయ్య మొగుడు చనిపోతూ ఆమెకు కొద్దిగా భూమిచ్చి పోయాడట. ఇంక తన కెవరూ దిక్కులేని ఉన్న ఒక్క ఆడపిల్లతో అన్న పంచను చేరింది. ఎంతో అణిగి మణిగి వుండేదట. ఎన్నడూ అన్నమీద అధికారం చెలాయించలేదట. ఇంటి చాకిరీ అంతా తనే చేసేది. అమ్మ మహారాణిలా వుండేది. దొంగ మాట లనీ చెప్పి—ఆడదానికేం భూము లెందుకని అన్న తన పేర ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. ఆమె నగలు కూడా స్వాధీనం చేసుకున్నాడు. ఓసారి తన కా[illegible] పని నిలబడటానికి వెయ్యి రూపాయ లవసరమని భూములు అమ్మేశాడు. అతిడబ్బంతా ఏం చేశాడో ఎవరికీ తెలియదు. ఆ అత్తయ్య ఓనాడు నిలదీసి అడిగితే, "ఆ డబ్బు సంగతి నీకెందుకు? నా పేరవున్న తరువాత నా యిష్టం. ఏదో ఇంత తిని పడుండక అన్ని గొడవలూ నీ కెందుకు?" అన్నాడట. ఆనాటి అత్తయ్య కన్నీళ్ళు కంతు లేదని కమల అంటుంటే రవణ కళ్ళు అశ్రుపూరితా లయ్యాయి. అమ్మ వూరుకోబెట్టటానికి ప్రయత్నించిందట. క్రమంగా అది పెద్ద రాద్ధాంతమై—ఇద్దర్నీ విడదీసింది. అగాధాల్ని సృష్టించి రెండుగా చీల్చింది.

అతని మాటలు, బాధలు పడలేక అత్తయ్య బయటి ప్రపంచంలోకి వచ్చేసింది. అది మాత్రం ఆమె నాదరించటానికి సిద్ధంగా వుందా? ఇనుప కటకటాల నీడలు పొడుగయ్యాయి. సుడిగుండాలు ఎదురుపడ్డాయి—అన్నీ సహించి జీవితాన్ని ఈడుస్తోంది. ఆమె పక్షం వహించి వాదించినందుకు అమ్మ చెంపలు ఎన్నోసార్లు ఉబ్బెత్తుగా వాచి పోయాయి. రవణ వినలేక పోతున్నాడు.

ఇంత చిన్న విషయాన్ని విని ఓర్వలేడు తను. హత్యలు ఎలా చేస్తారో! అందుకే లేడీ మేక్‌బెత్ కి మల్లే హృదయాలు అంగీకరిస్తాయి గామోసు!

"కమలా!... మరి నే నొస్తాను."

"సరే కాని భోజనానికి మాత్రం [illegible] రావాలి."

అలాగేనని తలూపి బయలుదేరాడు.

ఏవో వింత శక్తులు, అనుభవాలు హృదయంలో తిష్ఠ వేసుకున్నాయి. అత్తయ్యను తల్చుకుంటే అదోలాగుంది. కమల చాలా తెలివైంది. పెళ్ళెలా చేస్తుంది? ఆస్తి వుంటే బాగా చదివించేది. కాని ఖర్మ—అయినా ఖర్మ—గిర్మ యేమిటి? మనుష్యులమీద మనుష్యు లెందుకు కత్తి కడతారో అసలు బోధపడదు. ఈ కోణంలోంచి చూస్తే మనిషికీ—జంతువుకీ తేడాయేమిటి? ఇలాంటి వాళ్ళ హృదయాల్లో బ్రౌనింగ్ తత్వప్రకారం ఆ మెరుపు వుండదు.

క్లాసులో ఏదో ఆలోచిస్తూనే వున్నాడు. తనకు ఆలోచనలు పిచ్చి ఎక్కువై పోయింది. ఫిజిక్స్‌లో ఎందుకూ పనికిరాని జోకో చెప్పబోతున్నాడు లెక్చరర్. క్లాసైన తరువాత "మేష్టారూ!... [illegible] టానికి మంచి యంత్రం అంటే ఈ ([illegible]) చెప్తారేం? దాని వుపయోగం?" అనడిగాడు. ఆయన ఆ ప్రశ్నకు సూదితో పొడిచినట్లు బాధపడుతూ, "అబ్బే!...ఏం లేదు. పూర్వికే చరిత్ర ప్రసిద్ధము—అంతే" అన్నాడు. అత్తయ్య సంగతి—చదువు—రెండూ అర్థం లేనివిగా వున్నాయి.

మధ్యాహ్నం అత్తయ్యింటికి భోజనానికి వెళ్ళాడు. తనకోసం కమల సగ్గుబియ్యప్పరమాన్నం వండింది. పాపం—ఆ రోజు రాత్రి ఏడున్నరకి తన రూం పక్కనున్న మిత్రుణ్ణి హ్యూమన్ ఫిజియాలజీ పుస్తకం అడుగుతుంటే రామనాధంగారు పిలిచారు. మిత్రుడు పుస్తకం తను చదువుకోవాలి కనుక ఇవ్వటానికి వీలుపడదన్నాడు.

"హ్యూమన్ ఫిజియాలజీ పద్మ దగ్గరుందోయ్—అమ్మాయ్! అదిలా పట్రా—నీకేం కావలసినా అడుగు—మరేం ఫరవాలేదు. మాదేం ఛాందసపు పట్టింపుల కుటుంబం కాదులే" పద్మ యిచ్చిన పుస్తకం అందుకుంటూ రవణ "థాంక్స్" అన్నాడు. [illegible]గారు తన్ను గురించి ఎందుకింత శ్రద్ధ తీసుకుంటున్నారో రవణ కర్థం కాలేదు. తను అల్లుడుగా చేసుకోవాలని అభిలాషేమో!... అయినా తన ఆలోచనలు అర్థం లేకుండా సాగిపోతున్నాయి. రాత్రి పదకొండు వరకూ ఆ పుస్తకం చదువుతూనే వున్నాడు.

* * *

మర్నాడు వుదయం అత్తయ్య యింటికి వెళ్ళేసరికి ఆమె యింటిదగ్గర లేదు. కమల దిగులుగా వుంది. అసలు కమల ముఖంలో ఎప్పుడూ విషాద ఛాయలు మెదలుతూనే వుంటాయి. ఏవో సామ్రాజ్యాలు కోల్పోయిన మహారాణి విచారం ఆమె ముఖంలో కనిపిస్తుంది. కళ్ళు చీకట్లు చిమ్ముతూ దేన్నో బోధిస్తూ వుంటాయి.

(మిగతా 64 వ పేజీలో)

సమయంలో మా వాడు గదా—యేమవకూడదు గదా! దౌర్జన్యం చేయకుండా ఎట్లా వుండగలిగినట్టూ అని. చివరకు అతనే దుఃఖపడటమేమిటో? అవును... అదే కారణం అయి వుంటుంది... అంతటి ఆవేశంలో వున్నప్పుడు పిడుగులా వచ్చిన నా తృణీకారాన్ని అతను తట్టుకోలేక పోయ్యాడు. అంతను మించి ప్రవర్తించడానికి అతని స్వాభిమానం అడ్డు వచ్చింది. అతని మంచితనం అడ్డువచ్చింది. నా అయిష్టత అడ్డు వచ్చింది. అన్నను, నాగరికత అడ్డువచ్చింది. అందువల్లనే, నేను కాదనంగానే వెళ్ళి దూరంగా కూర్చున్నాడు. అంతటి ఆవేశాన్ని ఒక్కమాటు — అన్ని విషయాలు అడ్డువచ్చినమీదట — అణగతొక్కేసరికి దుఃఖమేదో పొంగివచ్చినట్టుంది. అంతే అయి వుండాలి. ఏమైనా నా అతను మంచివాడనే చెప్పాలి. అనుకొన్నది నళిని. "నిజంగా ఆ సంఘటన నా జీవితానికి కళంకమే అవుతుందా? ఎట్లా అవుతుంది! ఏమంత మహాద్రోహం చేశాననీ? అంత చిన్న తప్పులు కూడా చెయ్యకుండానే వున్నారా — ఈ మానవులు. నా స్థితిలో వున్న వాళ్ళంతా?... అయినా ఎందుకిప్పుడు నాకీ వితర్కం?" అని మళ్ళీ పూర్వ విశ్వాసానికి వచ్చి కాసేపు మౌనం వహించింది.

అంతలో మేడ మెట్లమీద నుండే "అత్తా, అత్తా" అంటూ విమల వస్తోంది. "ఇదీ భలే పిల్ల! పిట్ట కొంచెం కూత ఘనమున్నూ! పిల్ల చూస్తే పదమూడేళ్ళయినా లేవు. అప్పుడే హైస్కూలు చదువు పూర్తికావస్తోంది.... ఎంతసేపూ సినిమా కబుర్లు, కొలకు మించిన కబుర్లు చెబుతుంది. ఆ తార నీళ్ళు ప్రేమించిందనీ, వాడు దీని ప్రేమలో పడ్డాడనీ, అది అందులో బాగా నటించిందనీ, అతను మరొక దానిలో తేలేశాడనీ ఏమిటో చెబుతుంది. ఎందుకు దీనికా కబుర్లన్నీ. ఎక్కడ సంపాదిస్తుందో ఏమిటో ఈ భోగట్టాలన్నీ. పైగా నే నత్తగారి పోవానికీ, కాసేపా చిన్నకోడలు పోవానికీ, ఇప్పట్లో వున్న నటీమణులందరికంటే పెద్ద రెట్లు సరిగా సరిపోతామట. బాగానే వుంది. అంతటితో వూరుకొంటే బాగానే వుంటుంది. నేను ఒప్పుకొంటే మా యిద్దరి ఫోటోలూ కలిపి సినిమా పత్రికల్లో తన ఉద్దేశంతోపాటు ప్రకటిస్తుందట. అల్లరి పిల్ల. అంతా వుండాలి. పోనీ అది అన్నమాటే బాగుంది. నన్ను పెద్ద అత్తగార్ని చేసింది. అవును అది అన్నమాటే బాగుంది. ఒక్కసారి నాకు నలభైయేళ్ళు వచ్చేస్తే బ్రతికిపోతాను" అనుకొన్నది నళిని అప్రయత్నంగా చిరునవ్వు నవ్వుతూ ఊడిపోయిన చుట్టముడి మళ్ళీ ముడి వేసుకొంటూ. ★

# మరో గిరీశం

(17 వ పేజీ తరువాయి)

బాగుంటుందనుకోను! నాన్నకు కూడా తెలిసిపోయింది.

వే: నిజంగానే?

వి: ఎస్! అబద్ధంగా! (సీరియస్‌గా). నువ్వు పశువ్వు! నీలో మానవత్వం ఏ కోశానా లేదు. నీ ముఖం చూస్తే పంచ మహాపాతకాలూ అమాంతం చుట్టుకుంటాయి.

క: ఇదంతా నిజమేనా, బావా! (కామశాస్త్రి శరవేగంతో ప్రవేశిస్తారు. ఆయన చేతిలో కొన్ని వుత్తరాలూ, ఫ్రేం కట్టబడిన ఒక ఫోటో వుంటవి.)

శా: బావా లేదు! గీవా లేదు! ఏవాయ్ దొరా! త్వరగా అవతలకు నడూ!

వే: అసలేమైంది మామయ్యా!

శా: ముందు అవతలకు నడిచి ఆ తర్వాత మాట్లాడు! నీ డెడ్లో తెలుసా? రిటైర్డ్ డిప్యూటీ కామశాస్త్రి. నా కళ్ళముందు పుట్టిన నువ్వే నన్ను మోసగించాలని చూశావు కాని, నేను నీలాంటి లక్షమంది చేత మూడు చెరువుల నీళ్లు తాగించాను.

వే: బాగానే వుంది? వాట్ ఈజ్ ది మేటర్?

శా: ఈ వైదికపు కొంపలో యింగ్లీషెందుకోయ్! లేపు మిస్ మేరీ విన్సెంట్ కన్య వచ్చినప్పుడు మాట్లాడుదువుగానిలే! ఇదిగో! నువ్వూ ఆ దొరసానీ కలిసి తీయించుకున్న ఫోటో! ఇదిగో మీ ప్రేమలేఖలు! క్రేక్! క్రేక్!

వి: ఎక్స్‌క్యూజ్ మీ, బారిస్టర్! నీ అనుమతి లేకుండా నీ పెట్టెలు సోదా చేసినందుకు క్షమించు. త్వరగా అవతలకు నడుస్తావ్ కదూ?

శా: ఊ! త్వరగా! నువ్వు మరి చిన్నాడివి కావు! బారిస్టరువు! లేవో, మాతో ప్రాక్టీసు పెట్టి ఓ కోర్టో కీర్తి, మరో పేరో డబ్బో సంపాదించవలసినవాడివి. అనవసరంగా నా బంట్రోతులకు శ్రమ కల్గించకు.

క: నడవ్వయ్యా! అవతలకూ! కావి నాడేలా అలా చూస్తావేం? నువ్వొక్కడో గిరీశాన్ని పంపి పుట్టినట్టున్నావే! ఊ! గెటౌట్! గెటౌట్!

[వేణు నిష్క్రమిస్తుండగా, మిగిలిన ముగ్గురూ నవ్వుతూండగా, తెర.] ★

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras

# అడ్డుగోడలు

★

(10 వ పేజీ తరువాయి)

★

"అలా వున్నావేం కమలా?" ఉలిక్కిపడి ఇటు తిరిగింది. "నువ్వా! .... కాంతా! .... అబ్బే! ఏంలేదు. ఎదురింటి కాంతకు నిన్న రాత్రి గుళ్ళో పెళ్ళైంది. స్నేహితులం కనక వెళ్ళి వచ్చాను. పాపం!...దాన్ని ముసలాడికి కంటగట్టారు. ముడుతల తెర దిగింది. కొంచెం డబ్బుందట—అంతే. వాళ్ళమ్మ పేదది—ఏ పూట కా పూటే—ఏం చేస్తాం మరి—ఆ అమ్మాయిని తల్చుకుంటే గుండె చెరువై పోతోంది.

కమల మాట్లాడలేదు. ఎవరికీ తెలియని కాంతమీద సానుభూతి వాక్యాలు వదిలించలేదు. సంఘాన్ని నిందించలేదు. ఎందుకని? నువ్వూ—నేనూ సంఘంలో రిజిస్టర్డు మెంబర్లం కదూ? కాంతమీది సానుభూతికన్నా కమల హృదయంలో ప్రజ్వరిల్లుతున్న యుద్ధమే ఆమె కన్నీటికి కారణం.

తన భవిష్యత్తు ఏమిటి? తనని ఎవరు చేసుకొంటారు?

ఇది.... అర్ధరాత్రి శీతకాలపు చలిలా కొరుక్కుతినే సమస్యలు. తన్ను విడుక్కుని ఆదర్శం ఎక్కడున్నుంచి వస్తుంది? ఆమెకలాంటి దశ పట్టదని తెలుసు లేదు. అలాంటి శక్తి తనలో లేదు. ముందు వెనుక జలమయం.

"డబ్బు లేనివాళ్ళ గతింతే—అదేనా నువ్వాలోచించేది?" కమల ప్రశ్న సూటిగా తగిలింది. ఎన్నో అర్ధాలు అందులో ప్రతిధ్వనించాయి.

"ఆ....ఎందుకవుతుంది? వాళ్ళకు సాయం చేసే బంధువు లెవరూ లేరేమో!"

"ఉన్నా సాయం చేయలేరేమో!"

"అత్తయ్య పిల్చింది గాబోలు!"

"ఊ.... అరగంటైంది." అని అక్కడే కాసేపు కూర్చుని కాలేజీకి వెళ్ళిపోయాడు.

(సశేషం)

# అద్దాల గోడలు

శ్రీ ఆర్. యమ్. చిదంబరం

(గత సంచిక తరువాయి)

ఆ వేళ ఇంగ్లీషు లెక్చరరు పాఠం మహా హుషారుగా చెప్పుకు పోతున్నాడు. షెల్లీ ఫిలాసఫీ గురించి. అతని జీవితమంతా శోకా క్రందనల మయమని—తన బతుకు కూడా అంతే అవుతోంది. కమల పెళ్ళి గురించి అత్తయ్య ఎంత కుమిలిపోతుందో! ఆ విష యంలో తన బాధ్యత ఏమైనా వుందా? నాన్న పంపే డబ్బుకు జమా ఖర్చు ఖచ్చి తంగా చెప్తుంటాడు. అతనంటే తనకు సింహస్వప్నం. అతని మాట వేదవాక్కు.

సాయంత్రం వెళ్ళేసరికి అత్తయ్య పక్కిం టావిడతో మాట్లాడుతోంది.

"రా బాబూ!" అంది. కొంతసేపు కాలేజీ జీతం సంగతి—చదువు సంగతి— అన్నీ అడిగాక హఠాత్తుగా "నాకొక్కటే విచారం వుండిపోయింది బాబూ! అదే నన్ను క్షమానం పీడిస్తోంది" అంది. రమణ గుండె గబగబా కొట్టుకుంది.

"దీని పెళ్ళిలా చెయ్యటమా అని. ఇంత కాలమైంది కాని కానీ కూడా నిలవ ఐయ్యి లేదు. దాని కేదో కొని పెడుతూనే కాలం గడిపేశాను. దుస్తులు కొన్నాను—ఇవన్నీ బీదవాళ్ళ కనవసర మంటావు. కాని దాని ముచ్చట తీరే దెప్పుడు?...."

"దాని కేం ఫర్వాలే దత్తయ్యా!....నే నున్నానుగా! ఇంకా నీకూ, కమలకూ అన్యాయం జరుగుతుంటే చూసి వూరు కుంటానా?"

"ఏం చేయగలవు బాబూ నువ్వు?.... కుర్రాడివి."

"నాన్నతో చెప్పి నిన్నింటికి తీసుకు పోతాను."

ఈ మాటకు రమణమ్మ ఘక్కున నవ్వింది.

"అదెప్పుడూ వీలుపడదు. వాడికి మనసు మారుతుందా? నేను రావొద్దూ?"....మార దని తనకూ బాగా తెలుసు. పాముకూ—నెమలికీ చెలిమి యెలా సాధ్యమవుతుంది?

ఇద్దరికీ పాత గాథలు మరుపురావటానికి ఏదైనా మందిస్తే బాగుండు నేమో!

"పోనీలే అత్తయ్యా!....నువ్వనవసరంగా దిగులు పడకు. నీ కేవిధంగానైనా సాయం చేసి తీరుతాం."

"ఆ మాటే చాలు కాని అనవసరంగా ఈ ముసిల్దానికోసం మీ నాన్నతో వైరం తెచ్చు కోకు. నిన్ను చదివించడు. త్రిశంకు స్వర్గంలో వుండిపోతావు."

"ఏమైనా సరే!....మీ అత్తకు నువ్వంటే ప్రాణం. ఇదివరకు నువ్వు రాకముందు ఎన్నో సార్లు నీ గురించే చెబుతూండేది. దాన్ని మాత్రం మర్చిపోకు" అని పక్కింటి ముస లమ్మ అంటుంటే నాన్న కల్పించిన గాథలు సత్యానికి ఎంత దూరంగా వున్నాయో అవ గాహనైంది. సమాధానంగా రమణ తలా డించి వూరుకున్నాడు.

*   *   *

నెలరోజులు దొర్లిపోయాయి.

ఈ నెలరోజుల్లో ఎన్నో వింత అనుభ వాలు కలిగాయి. మొదటిసారిగా తనకు ప్రపంచమంటే ఏమిటో బోధపడింది. శ్రీధరు గారితోనూ — పద్మతోనూ స్నేహం ఎక్కు వైంది. అప్పుడప్పుడు పద్మతో కులాసాగా కబుర్లు చెబుతూండేవాడు. తన లాడ్జిలోవున్న వాళ్ళందరికీ తనంటే అసూయ ఎక్కువ కావటానికి అదొక కారణం. 'మా భలే పిట్టను వల్లో వేశావురా!' అనొకడంటుంటే వాణ్ణి చీల్చి చెండాడా లనిపించింది, ఛీ! వీళ్ళంతా ఓమర్ ఖయ్యాం శిష్యుల్లాగున్నారు. ఎంత నీచమైన వేదాంతాన్ని సృష్టించా డతను! అరటిపండు వొలిచినట్టు ప్రపంచమంతా తనకు ప్రత్యక్షమైంది. ఎన్నో స్వార్థపు గాలులు మోసాలతో జిగువెక్కి ఆడదాన్ని అథః పాతాళానికి తీసుకుపోయాయి. ఇదంతా అత్తయ్య చుట్టూ వున్న వాతావరణాన్ని పరిశీలిస్తే బోధపడింది. అసలు బతకడ మెందుకో—జన్మ ఎందుకో బోధపడలేదు. ఈ విషయాన్ని ఫిలాసఫీ లెక్చరరుగార్నడిగితే ఆయన ఫకాలున నవ్వాడు. "టూకీగా చెప్పా లంటే—భగంతుణ్ణి నమ్మేవాళ్ళకు — ఆయన మన్ని తమాషాకు సృష్టించి—ఆడించి వినోదం అనుభవిస్తుంటాడు." అన్నాడు. అందులో కంచు కాగడా పెట్టి వెదికినా తన ప్రశ్నకు సమాధానం కనిపించలేదు. ఆ వేళ వుదయం పద్మను ప్రశ్నించాడు: "మీకు జీవితంలో ఏదైనా అర్థం కనిపించిందా?....అసలా ప్రశ్న గురించి ఎప్పుడైనా ఆలోచించారా?"

పద్మ నవ్వుతో ఆశ్చర్యాన్ని జతచేసి "నే నెప్పుడూ ఆలోచించలేదు. అటువంటి పరిస్థితి ఎప్పుడూ ఏర్పడలేదు" అంది.

"అంతే — విచారం ఆమెను ఎందుమూపు ల్లాంటిద"నుకున్నాడు. నిజానికి తనకే చీకూ—చింతా లేకుంటే తనెందుకీ లోతుల్ని తరచి చూస్తాడు? ఎప్పుడూ అత్తయ్యే తనకు కనిపి స్తోంది....కమలనుగురించి ఆలోచిస్తూ నడు స్తున్నాడు. హఠాత్తుగా అతను చూసిన దృశ్యం ఆశ్చర్యాన్ని కలిగించింది. కమల నూతిదగ్గర స్నానం చేస్తోంది. ఎదురింటి మూర్తి కిటికీ తలుపులోంచి వోరగా చూస్తు న్నాడు.

రమణకు కోపం—నవ్వూ కలిగాయి. మానవ జన్మంతా ఇంతే! ఒకళ్ళ వెనుక ఒకళ్ళు నిలబడి కిటికీల్లోంచి చూడటం. తను నెవరు చూస్తారో అనే భయం పీచు పీచుమంటూ వుంటుంది. బహిరంగంగా, ఎవడూ! "నేను మంచివాణ్ణి" అనలేడు. రమణ రాకను గ్రహించిన అతను చల్లగా తప్పుకున్నాడు. కమలతో మాట్లాడుతున్నప్పుడు ఈ సంగతి చెబుదామనుకుని మానేశాడు.

మర్నాడు మధ్యాహ్నం కుంభవృష్టిగా వర్షం కురిసింది. కాలేజీకి సెలవు కనక అత్తయ్య ఇంటికి వచ్చి కూర్చున్నాడు. ఒంటి గంటైనా అత్తయ్య రానందుకు ఆశ్చర్య పడ్డాడు. దుఃఖాన్ని కప్పుకున్న ముఖంతో కమల అటూ యిటూ చూస్తోంది.

"ఏం కమలా!..."అని సగంలో ఆగాడు.

అతన్ని చూసి పరుగెత్తు కొచ్చింది.

"కొంప మునిగింది!....... అమ్మింకా ఎందుకు రాలేదో తెలుసా? వాళ్ళింట్లో

వెండి కంచంపోతే అదే అత్తయ్య మీద పెట్టి దాన్ని అరెస్టుచేశారట... ఎదురింటి వాళ్లొచ్చాయి చెప్పేదాకా నాకీ సంగతి తెలియదు. ఇప్పుడేం చేయటం?....”

ఆ మాత్రికే ఈ పని కావలసివచ్చింది! రమణ కంగారు పడిపోయాడు. నిజంగా అలా జరుగుతుందా? కాక అబద్ధం చెప్పటానికి మాత్రికేం పట్టింది?

“ఇప్పుడేం చేయటం?”

కమల కంఠధ్వని ఎక్కడో శిథిల కట్టడం నుంచి వస్తున్నట్టుంది.

“మరేం ఫర్వాలేదు! నువ్వు నా కూడా రా చెప్తా. నేనొక ప్లీడరుగార్నెరుగుదును. ఆయన సాయంచేస్తాడు. అనవసరంగా కంగారుపడకు. ఏం చెయ్యాలో ఆయన్నే కనుక్కుందాం.”

కమల తాళం వేసుకుని బయలుదేరింది. గబగబా నడుస్తున్నారు. అనంతకోటి ఆలోచనలు బుర్రలో బుసలు కొడుతున్నాయి. అక్కడికెళ్ళేసరికి ప్లీడరుగారు లేకపోతే కాలం మించిపోతుంది.

రామనాథంగారు హాల్లోనే వున్నారు.

ఆయన కమలకేసి ఆశ్చర్యంగా చూశాడు. రమణ కుర్చీలో కూర్చుని కమల్ని కూడా కూర్చోమన్నాడు. ఓ బల్లమీద దూరంగా కూర్చుంది.

“ఈ అమ్మాయెవరు?”

ఏమని చెప్తాడు? తన స్నేహితురాలని చెప్తాడా? వెంటనే ఆయన అనుమానిస్తాడు. ఇప్పటి గౌరవం వుండదు. అత్తయ్య కూతురంటే? ఈ వంటలక్క తన అత్తయ్యని ఆయన చిన్నచూపు చూడడూ? తన్ను ఆదరిస్తాడా?

“మా అత్తయ్య కూతురండి.”

“ఆ....రమణమ్మగారి కూతురా!....ఆవిడిక్కడే వుందా?” రమణ వుక్కిరిబిక్కిరైపోయాడు.

“ఆమె సంగతి మీకెలా తెలుసు?”

“అదంతా చిన్నప్పటి సంగతి—మీ నాన్నా — నేనూ స్నేహితులమని చెప్పాను కదూ! ఆయనకు ఎగినెస్టుగా వోసారి కేసు నడిపి గెలిచాను. అప్పటినుంచి మా యిద్దరికీ వున్న స్నేహం నశించింది. అప్పుడు మీ అత్తయ్యను బయటకు పంపేయటం కూడా నే నెరుగుదును. అశక్తతవల్ల—నలుగురికీ భయపడి అప్పుడేం చేయలేకపోయాను....”

తరువాత సంగతంతా రమణ చెప్పాడు.

రెండుగంటల్లో అంతా సరిపోయింది. ప్లీడరు సోమన్న ఇంటికెళ్ళి ఏం మాట్లాడాడో ఏమో కాని— అత్తయ్య తిరిగి వచ్చేసింది.... ఇంటికి తిరిగొచ్చాక రమణమ్మ బోరు నేడ్చింది. “నాయనా!....నువ్వు మంచివాడివి కనక రక్షించావు. ఆ జెయిల్లోనే వుండిపోతే నా గతేవిటి? కమల గతేవిటి? అంతా నా ఖర్మ. అన్ని బాధలూ నాకే వచ్చిపడతాయ్.” రమణ మాట్లాడ్లేదు. అనవసర మనిపించింది.

మూడోనాడు మరో సంఘటన—కమల ఏడుస్తూ కూర్చుంది. రమణమ్మ పక్కన దిగాలుగా కూర్చుంది. రమణను చూడగానే అత్తయ్య తన్ని దూరంగా తీసుకుపోయింది. “ఏవిటిది? కమల ఎందుకేడుస్తోంది?” అన్నాడు. “అదే చెబుతున్నా. దానికి పెళ్ళి చేయకపోవటం నా కొంప ముంచుతోంది. ఎంత అప్రతిష్ఠ....ఎవడో వెధవ, ఎదురింట్లో వున్న అద్దెగాడిద—ఏదో అన్నాట్ట. నీతో చెప్పకూడదనుకున్నాను. కాని తప్పింది కాదు. వాడి చూపులూ—అవీ ఎప్పట్నుంచో కనిపెడుతున్నా—” రమణమ్మ కన్నీరు తుడుచుకుంది.

రమణకు ఆవేశం పొంగింది. వాణ్ణి పట్టుకుని చావదంతా మనుకున్నాడు. ఛీ....తంతే ఏం లాభం? పల్చటి ఎముకలకు—మాంసానికీ దాస్యం చేసే వాని గుణం విరగబడి నవ్వదూ? అది సహజం—ఇంద్రియాలు పీకేస్తాయి. వాడికి—వాడి చెల్లెలొకతె స్నానం చేస్తుంటే మరొకడు చూస్తున్నాడని తెలిస్తే




అందరికి అది మంచిది...
* ఎందుచేతనంటే అది శుద్ధమైనది
* ఎందుచేతనంటే అది పుష్టికరమైనది

డాల్డా వనస్పతి

½ పౌను, 1 పౌను, 2 పౌన్లు, 5 పౌన్లు మరియు 10 పౌన్లు డబ్బాలలో భారతదేశంలో అన్నిచోట్లా దొరుకును.

HVM. 280-50 TL.

సహిస్తాడా? ఆ వేశాలు కంచెలోపలే వుంటాయా? అందుకు సంస్కారం—సౌందర్యం—అడ్డురావు. అది న్యాయంగావుందాని ప్రశ్నిస్తే “ఈ కాలంలో న్యాయం ఎక్కడుంద”ని ఘాటైన సమాధానం వస్తుంది.

ఇంతకూ ఆ వేదన తన్నటమా? క్షమించి వూరుకోటమా?....హిందీ సినిమాల్లో లాగ కమల సాచి దవడమీద కొట్టలేక పోయిందే? “దానికి పెళ్ళై మొగుడుంటే వూరుకుంటాడా?” అంటుంది అత్తయ్య. “వాళ్ళమ్మతో చెప్పి ఈ సంగతి కనుక్కుంటా...” “ఎందుకత్తయ్యా!....లేనిపోని గొడవ. అనవసరంగా నలుగురి నోళ్ళలోనూ పడితే మనకే అప్రతిష్ఠ. మగాడికేం ఫర్వాలేదు.”

అత్తయ్య వూరుకుంది.

అవును మరి. మగాడు శాస్త్రప్రకారం నాలుగు పెళ్ళిళ్ళు చేసుకోవచ్చు. ఆడదానికి?....కావలసింది నీతిబద్ధమైన స్వేచ్ఛ! ఏమిటో తన పిచ్చి! ఆశయాలు ఆశయాలుగానే వుండిపోతాయి. మాటలు కోటలు దాటుతాయంతే. అత్తయ్య చుట్టూ కబళిస్తున్న వాతావరణం అలాంటిది. అందరూ పూట గంజికోసం ప్రాకులాడేవాళ్ళే. ఆకాశంలో నక్షత్రాల్ని దండలుగా గుచ్చి వేసుకుని ఆనందించేవాళ్ళు. అసహ్యపూరిత పరిసరాలు—వికసించని ఆలోచనల్లో—అర్థంలేని మడితో—సంస్కారహీనంగా అనాది మానవునికి సైతం దాస్యం చేయవలసిన వ్యక్తుల సమూహం. అలాంటి వాతావరణంలో ఎలాంటి వింతలైనా జరుగుతాయి. సౌందర్య పతి వికారుణ్ణి కామిస్తుంది.

“దానికి పెళ్ళి త్వరగా చెయ్యాలిరా. ఎవడికో — మొగాడన్న వాడికి కంటగట్టాలిరా. ఇంక తప్పదు.” అత్తయ్య తనతో అంటోందో—తనలో అనుకుంటోందో కూడా తెలియటం లేదు.

“తొందరపడకు. అన్నీ సవ్యంగా జరుగుతాయి.” అనేసి త్వరగా కమలతో నాలుగు మాటలు మాట్లాడి వచ్చేశాడు.

అత్తయ్య గుండెల్లో ప్రళయాన్ని సృజిస్తోంది. లోకానుభవం లేని తనేం చేయ చేయగలడు?....పద్మ వలన తనకు ప్రయోజనం ఆలోచించాడు. లోకమంటే ఎలాంటిదో పద్మ బోధించింది. ఆమె ప్రాముఖ్యతదే! అందరూ తన్ను గురించి ఏమనుకున్నా పద్మ బాధపడదు. రెండు జడలు వేసుకున్నందుకు—స్లిప్పర్లు వేసుకున్నందుకు—వాయిల్సులో దాక్కున్నందుకు—రింగూ-నెట్టూ వాడినందుకు తన్నందరూ ‘బర్మా రాణి’ అని పిలిచినా పద్మ జంకలేదు. ఆ వేషం మానసూలేదు.

తన్ను—పద్మనూ గురించి రూంలో ఏదో అనుకుంటే తనకు వణుకు జనించింది. అత్తయ్య కమల పెళ్ళివిషయం కదిపేసరికి తనకు భయం కలుగుతోంది. ఏనాడైనా ఇద్దరి పేరూ గోడమీద కెక్కితే తను అధఃపాతాళానికి కుంగిపోతాడు కాని పద్మ మాత్రం జంకదు. దసరా సెలవులు వచ్చాయి.

ఇంటికి వెళ్ళటం అనవసరమనుకున్నాడు. అత్తయ్య శరీర పటుత్వానికి విడాకులిచ్చింది. ఆమె కెలాంటి అపాయమన్నా కలిగితే—కాని నాన్న రమ్మని రాశాడు. అజ్ఞ నెదిరించలేక వెళ్ళాడు. వారం రోజులు గడిచాయి. ఆరోజు సాయంత్రం—

గాలి జోరుగా వీస్తోంది. నాన్న విజయవాడ వెళ్ళాడు. ఎందుకో మనసు కలతగా వుంది. కిటికీదగ్గర కూర్చుని బయటికి చూశాడు. ఆకాశం నల్లరంగు పూసుకుంటోంది. మధ్య మధ్య మెరుపులు నల్లతెరలు చీలుస్తున్నాయి. చెట్లన్నీ ప్రళయసంగీతం పాడుతున్నాయ్. పోస్టుమేన్ సాయంత్రం ఇచ్చిన వుత్తరం చదువుకున్నాడు. ఓ కంపెనీ నుంచి తనకుద్యోగానికి ఆర్డరువచ్చింది. అది తను స్కూలు ఫైనలు ప్యాసైన వెంటనే పెట్టిన దరఖాస్తుకు సమాధానం. రమణకు నవ్వొచ్చింది. ఇంటర్‌లో చేరాక ఎందుకిది? జీవితంలో ఏదీ సరైన వేళకు జరగవుగామాలు! జరిగితే ‘అదృష్టం’ అనిపిస్తుంది. టపటప వర్షం ప్రారంభమైంది. ఆ వర్షంలో నాన్న వచ్చాడు. గొడుగో మూలకు విసిరేశాడు. మార్షియన్ మారణాయుధంలా అగ్నివర్షం కురుస్తున్న కళ్ళతో చూశాడు ఎందుకో!

“ఇదేనా రావటం?” అందామనుకున్నాడు. కానెందుకు? ఇదే రావటం కాకపోతే దోవలో అడుకుంటూ దేవిటి?

“ఏరా!....అత్తయ్య బాగుందా?” నాన్న కంఠంలో కంకరరాళ్ళు కర కర మన్నాయి. ఏదో జరిగుంటుం దనుకున్నాడు రమణ.

“ఏమో! నా కెలా తెలుస్తుంది?” గోడకేసి చూస్తూ ప్రశ్నించాడు. తండ్రి మొహంకేసి చూడ్లేక పోయాడు.

“ఏం!....తెలియదే! నా కడుపున చెడబుట్టావురా! నీకు తేరగా తిండిపెట్టి, దున్నపోతులా మేపి చదివిస్తున్నందుకు మా మంచి శాస్తి చేశావు. అసలు నువ్వు దానింటికెందుకెళ్ళావు? తండ్రయినందుకు నా మాట మీద ఏమైనా గౌరవముంచావా?”

బయటి గాలి గోడల్ని చీల్చుకురావటానికి ప్రయత్నిస్తోంది.

“ఇదంతా నీకెవరు చెప్పారు? ఆధారమేమిటి?”

పద్మే తన స్థితిలోవుంటే ఇలా అంటుందా? ‘నా యిష్టం’ అంటుంది.

“దానింటికి ఎదురుగా వున్న వెంకన్న పంతులు చెప్పాడు. అంతెందుకు? రామనాధం గారు చెప్పారు. నీ ప్రవర్తన కూడా బాగా లేదని....అర్థమైందా? నిన్ను ఇంట్లో ఉండనివ్వొచ్చా అసలు.”

మాటలు నోరక్క తన్నుకున్నాడు రమణ.

“అవును....వెళ్ళాను. తప్పేముంది? అసలు అత్తయ్య నెందుకు తరిమేశారు? దానికి ఆ స్త్రీ అనే వుండేదట!” గొంతుక దగ్గర్నుంచి ఇలాంటి నిష్ఠురవ్య వస్తుందని తండ్రెన్నడూ ఆశించలేదు.

“అదెవరు చెప్పారు? దాని మొహానికి ఆ స్త్రీ కూడా ఏడిసిందా?”

“అదీ రామనాధంగారే చెప్పారు. దాని ఆస్తెందుకు లాక్కోవాలి? అది కూతురు పెళ్ళెలా చేస్తుంది? మనం దాని సొమ్ము తినటం సిగ్గుచేటు కదూ? అందుకు మనసెలా వొప్పుతుంది?”

రమణ ఇంకా ఏదో అంటున్నాడు.

చెంప ఫెళ్ళుమంది. రమణ చెయ్యి కూడా పైకివచ్చి దిగిపోయింది. తండ్రిని కొడితే నలుగురిచేతా మాటలు పడటమే కాని లాభమేముంది? అతనిలో సహజగుణాలెలా నశిస్తాయి? అమ్మను చావగొట్టేవాడన్న సంగతి ఇప్పుడు తను నమ్ముతున్నాడు.


“కొడితే కొట్టారు కాని అత్తయ్యను పిలవటం న్యాయం—మంచిది. దాని వుసురు తగిలి మనమంతా నాశనమైపోతాం.” అమ్మ తలుపు దగ్గర నిలబడి చూస్తోంది. ఆమె కళ్ళల్లోంచి నయాగరా జలపాతం తొంగి చూచింది.

“అసలు దాన్ని గురించి అంత శ్రద్ధ నీకెందుకు? ఆ దెలాంటి చీడపురుగో తెలుసా?.... ఈ రామనాధం మన కుటుంబం మీదుండే కోపంతో నీ మీద నాతో—నా మీద నీతో చాడీలు చెప్పి తండ్రీ—కొడుకుల్ని విడదీయాలని చూస్తున్నాడు. అసలదే మనింట్లో సొమ్ము తీసి దాచి మరది కిచ్చేది.”

నాన్న వేసిన కొత్త అస్త్రానికి రమణకు నవ్వొచ్చింది.

“ఈ మాటలు నా కవసరం లేదు. దవడ వాచేట్టు కొట్టావు....అమ్మ నిలా ఎన్నిసార్లు బాదావో!....ఛీ....ఈ ఇల్లు, ఈ గొడవ నాకక్కర్లేదు. నే నెక్కడికైనా పోతా—ఈ రక్తబంధం నాకొద్దు.”

“ఆహా!....గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించిందట. వెళ్ళు. నాకు తెక్కాని కన్న తండ్రిని కాదన్న నువ్వు పుట్టలే దనుకుంటాను. వెళ్ళి ఆ ముష్టి ముండతో వూరేగు.” తండ్రి




రమణయ్యను చూడగానే అత్తయ్య ఆమెను దూరంగా తీసుకుపోయింది

మాటలు కోపంతో అంటున్నాడని తనకు తెలుసు. ఇంత చిన్న విషయానికి లోయలు సృజిస్తాడా ?

రమణ గబగబా బయటికి వెళ్ళిపోయాడు. వర్షంలో తడుస్తూనే వెళ్ళాడు. పైన మేఘాలు గర్జిస్తున్నాయి. తండ్రి దర్భాలున తలుపు వేశాడు. తనకోసం తల్లి కూడా కన్నీళ్ళ వర్షం కురిపిస్తుంది. అంతే—తను ఏం చేద్దామని ? తన్నెవరాహ్వానిస్తున్నారు ? దీనంగా మెరిసే అత్తయ్య కళ్లు కనిపించాయి. "ఏం చేస్తావ్" అన్నట్టు కమల చీకట్లోంచి చూసింది. ఎక్కడ కెళ్ళినా ప్రశ్నలే—అడ్డంకులే—సమాధానం లేదు. జవాబు అనంతాకాశంలో ఎక్కడో వుండే లక్ష్యం కావటం లేదు. నాన్న ఏదో అన్నంతలో తనకు వుద్రేకం ఎందుకని ? తన కుద్యోగం వచ్చింది. కాని కట్టుబట్టలతో ఎలా వెళ్ళాడు ? చదువు గురించి తనకు విచారం లేదు. ప్రైవేటుగా చదవవచ్చు. సిమెంటు రంగు చీర — నాయిలు బ్లౌజు తొడుక్కుని అందర్నీ వెక్కిరిస్తున్న పద్మ దృష్టిపథంలో మెలిగింది.

వర్షం పూర్తిగా తగ్గిపోయింది. ఎవడో స్నేహితుడు కనిపించి ఏవేవో మాట్లాడాడు. "ఎప్పుడూ అలా విచారంగా వుంటావేమిరా ?" అన్నాడు. వంతెన దగ్గర కొచ్చాడు. పడవలు నీటిమీద నెమ్మదిగా—ప్రవాహాని కెదురీదుతూ వెడుతున్నాయి. జీవితాలు ఆ నీటిలో ప్రతిబింబించాయి. నిశ్చలంగా వున్న పడవమీద కూర్చుని ఆలోచించాడు. నక్షత్రాలు తొంగిచూచి ఆశ నిరాశల గీతాన్నాలాపించాయి. అత్తయ్య చూపులు శూలాల్లా పొడుస్తాయి. వాటి నెదిరించలేడు. కమల చుట్టూ వున్న చీకటి పోయి ఉషస్సు ఆవరించాలి. అంతిమ నిర్ణయమదే !

★

మర్నాడు తండ్రిలేని సమయం చూసి సామానంతా సర్దుకుని విజయవాడ వచ్చేశాడు. ఎదిరించి మళ్ళీ ఇంటికి వెళ్ళటం పిరికితనమైనా తప్పింది కాదు. స్టేషనులోకి మళ్లే తన గుండెలో కూడా ఎర్ర దీపాలు—పచ్చ దీపాలు వెలిగాయి. అతను వచ్చేసరికి అత్తయ్య ఇంటి దగ్గరలేదు. "కమలా !" అని పిలిచాడు.

"ఎప్పుడూ రావటం ?" యథారీతిగా ప్రశ్నించింది.

రమణ వుత్సాహంతో జరిగినదంతా చెప్పాడు.

"నువ్వు తప్పు పని చేశావు. నాన్న ఏమీ అనుకోడనుకో—నీ చదువూ—అదీ—నువ్వు ఆలోచించుకోలేదు."

అన్నీ ఆలోచించాడు. ఏది చేసినా అతరాత్మకు వ్యతిరేకమవుతోంది.

"అత్తయ్య వచ్చాక రాత్రి వస్తా" అన్నాడు.

తిన్నగా ప్లీడరుగారింటికి వెళ్ళాడు.

"మీరు మా నాన్నతో ఏమైనా మాట్లాడేరా ?" అనడిగాడు.

"లేదు....ఆయన లాడ్జిలో అందర్తో ఏవేవో మాట్లాడాడు కాని నాతో ఏం మాట్లాడలేదు."

ఎవరిని నమ్మటం ? తన్ను గురించి అనటానికి ప్లీడరుగారికేం పని ? మనిషిని మనిషి నమ్మలేడు. అందుకే స్టీవెన్‌సన్ నిజం చెప్పటం కష్టమన్నాడు. అందరూ అబద్ధమాడొద్దంటారు. రామనాథంగారు ఎవరో రావటం వలన వెళ్ళిపోయారు. పద్మ వచ్చింది. "ఏమిటి విశేషం ?" అన్నట్టు కనుబొమ లెగరేసింది. అంతా చెప్పాడు.

"చాలా తెలివి తక్కువ పని చేశారనుకుండీ" అంది పద్మ. రమణ తెల్లబోయాడు. తన్ను అంతరాత్మ బాధిస్తోందంటే 'అందరికీ లేని అంతరాత్మ నీకుందా?' అని ప్రశ్నిస్తుంది. మార్క్సిల్—అతని యుటోపియాలాంటి వుద్యానవనం జ్ఞప్తికొచ్చాయి.

"ఎంచేత?" అ ప్రశ్నలో బలం మాత్రం లేదు.

"ముందు బతుకు కష్టాల్లో పడిపోతుంది. కమల ఉపకారంచేస్తే ఏం లాభం?....తనకు మాలిన ధర్మం మొదలు చెడ్డ బేరం. అయినా మీ నాన్న పూరికే కోప్పడుంటాడు. ఇదో చిలిపి కయ్యం!"

పద్మ మాటలు ఎక్కడికో లాక్కుపోయాయి.

రాత్రి తొమ్మిదింటికి వెళ్ళేసరికి రవణమ్మ ఇంటి తలుపు తాళం వేసుంది.

"రవణమ్మగారే రండి?" ఆశ్చర్యపోతూ అడిగాడు.

"సాయంత్రమే ఎక్కడికో వెళ్ళింది. కూతుర్ని కూడా తీసికెళ్ళింది."

రవణకు మతిపోయి నట్టైంది. ఎక్కడకు పోయుంటారు? ఈ ప్రపంచంలో వాళ్ళ కెవరూ బంధువులు లేరుగా! అంతా అనుకోకుండా విచిత్రంగా జరిగిపోతోంది. మానవుడనుకున్నట్టు అన్నీ జరిగితే సిద్ధాంతాలు—చట్టాలు—యుటోపియాలు ఎందుకని? ఆలోచిస్తూ వెనుదిరిగాడు. ఆ రాత్రంతా పీడ కలలు వచ్చి అతన్ని చెదరగొట్టాయి. గోడ మీది నీడలు భయపెట్టాయి.

మర్నాడు వుదయం కూడా అత్తయ్య తిరిగి రాలేదు, రవణకు పిచ్చెత్తింది. ఆ రోజు కాలేజీకి సెలవు పెట్టాడు. ఆ మర్నాడు కూడా అత్తయ్య రాలేదు. అతనికి చుట్టూ వూపిరి సలపనీయకుండా పొగ కమ్ముకున్నట్టైంది. నిరాశగా తిరిగి వెళ్ళిపోతుంటే అత్తయ్య వుంటున్న ఇంటాయన పిలిచాడు. ఏదో ముఖ్యవిషయం మాట్లాడాలని కూర్చోబెట్టాడు.

"మీరు మీ నాన్నతో దెబ్బలాడి రావటం—చదువు మానేస్తా ననటం ఏం బాగా లేదండి....మీ అత్తయ్య సంగతి మీ కేమైనా తెలుసా?"

"తెలియదండి" రవణకు గాభరా ఎక్కువైంది.

"మీ అత్తయ్య మీరు చేసిన పనికి అయిష్టంతో వూరు విడిచి వెళ్ళిపోయింది. ఈ విషయం ఇవాళ్టిదాకా గుప్తంగా వుంచాను. కమల కూడా వెళ్ళింది. అనవసరంగా తన కోసం మీరు బాధపడటం—మీ భవిష్యత్తు మీరు పాడుచేసుకోవటం ఆమె కిష్టంలేదు. ఎదురుగా వుంటే మీరు బాధపడతారని వెళ్ళిపోయింది. చక్కగా చదువుకోండి—అంతే—ఈ మాటే మీతో అనమంది." రవణ పాతాళానికి కృంగిపోయాడు. ఆశకు రెక్కలు తెగి భూమ్మీద పడ్డట్టైంది

"అయితే ఎక్కడకు వెళ్ళింది?"

"ఏమో!....అది నాకు తెలియదు."

"అబద్ధం! ఇంతా మీకు తెలిసినప్పుడు అది తెలియకుండా వుండదు."

"నా మాటల్లో ఎప్పుడూ అబద్ధా లుండవు."

రవణ ఇంకక్కడాగలేదు. సాయంత్రం దాకా తిరిగాడు. కాని ఆ వూళ్ళో మాత్రం అత్తయ్య ఎక్కడా కనిపించలేదు.

అయితే, అంతా నిజమన్నమాట! అత్తయ్య ఎంత మోసం చేసింది!....తనకోసమే అయినా దాంట్లో చీకటే ఎక్కువ. చీకటి పడుతోంది....డింగీలు లాగేవాళ్లు రొప్పుతూ—రోజుతూ—జీవితాల్ని బండరాళ్లుగా మార్చి లాగుతున్నారు. నిశ్చలంగా వున్న పడవ మీద కూర్చుని కింది నీటిని చూస్తున్నాడు. విద్యుద్దీపాల ప్రతిబింబాలు నీటిలో పడుతున్నాయి, నీటికి చెదరుతున్నాయ్. హార్డీ అన్నట్టు మెదడులో నీటిపాయ. నాన్న ఊహకందని మనిషి. సంస్కార మక్కర్లేదతనికి. పద్మ అందర్నీ ధిక్కరించి కడగంటి చూపులో లోకాన్ని దొర్లిస్తుంది. అత్తయ్యొక వెర్రిబాగుల్ది. కమల భవిష్యత్తును చూసి గడగడ వణుకుతోంది. లాజ్మే పేట్సంతా అసూయను తిని జీవించేవాళ్లు. కోల్‌రిజ్ జ్ఞప్తికొచ్చాడు. కలుసుకోటం—తెలుసుకోటం—బతికి విడిపోటం—ప్రతి మానవుని విచారగాథ—అంటాడు.

ఇంకెవరు ఆదర్శం కలవారు?


తన కర్తవ్య మేమిటి? నాన్నను క్షమాపణ వేడుకుంటూ వుత్తరం రాయాలి....ఛీ!....అది ఆత్మగౌరవానికి గొడ్డలి పెట్టుకదూ?

క్రింద నీరు కదలుతూనే వుంది. ఏటివొడ్డునున్న ఇంటి డాబామీద జంటకన్నుల పండువుగా నిలబడుంది. అదేగా మోలు జీవితంలో ఆనందం! తన మిత్రుడు కాప్‌స్టైన్ సిగరెట్టు కాలుస్తుంటే పప్పులాగుంటుం దంటాడు. పక్క బెదరుతూ చుట్టూ చూస్తూ పులిస్తరాకుల్ని నాకుతోంది. అది దాని కానందం. దూరంగా క్రికెటు ఆట సాగుతోంది. ఆనందానికి నిర్వచన మదేనేమో!....కాని తనకు?

అర్ధరాత్రివరకు ఆలోచించాడు. ఏటి వొడ్డునున్న ఇంట్లో గడియారం పన్నెండు కొట్టింది. అర్ధరాత్రి పిశాచంలా నడుస్తూ వస్తున్న రవణకు నిశ్చలంగా నిలబడున్న క్లాక్ టవర్ వెక్కిరించి నట్టైంది.... ★




చర్మబాధల కన్నిటికీ
సైబాల్
చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశనిదై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధి కెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబీస్, మొటిమలు, తామర, కాళ్ళ పగుళ్లు, వ్రణములు మొదలైన వాటిని కుదర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.




బిడ్డల ఆరోగ్యమునకు
ప్రసిద్ధి చెందినది:
రమణీస్ బేబి గ్రైప్
తయారీదార్లు:
ది సౌత్ ఇండియన్
మాన్యుఫాక్చరింగ్ కో., మధుర.
డిస్ట్రిబ్యూటర్సు:
సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికింద్రాబాద్,
బరంపురం (గంజాం), బొంబాయి.